తొలిపిలుపే నీ తొలిపిలుపే మనసుకు తెలిపెను పసివలపే

తొలిపిలుపే నీ తొలిపిలుపే వయసుకు తెరిచెను చలి తలుపే

తొలిపిలుపే నిన్ను నన్ను కలగలిపే తొలిపిలుపే. నీలో నాలో కలలను కదిపే

తొలిపిలుపే నీ తొలిపిలుపే మనసుకు తెలిపెను పసివలపే

తొలిపిలుపే నీ తొలిపిలుపే వయసుకు తెరిచెను చలి తలుపే

ఒక చూపుతోటి ఒక చూపు కలిపి వెనుచూపు లేని జత పయనమిది

ఒక చేయిలోన ఒక చేయివేసి ఒకటయ్యే చెలిమిది

ఒక మాటతోటి ఒక మాట కలిపి మొగమాటమైన మగువాట ఇది

ఒక గుండెతోటి ఒక గుండెచేరి ఒదిగుండే కథ ఇది

ప్రతిపదమూ ప్రియా అని వలచినది ప్రతిఫలమూ ఆశించని మమతల వ్రతమిది.

తొలిపిలుపే నీ తొలిపిలుపే మనసుకు తెలిపెను పసివలపే

తొలిపిలుపే నీ తొలిపిలుపే వయసుకు తెరిచెను చలి తలుపే

మనసైన వేళ కనుసైగ చాలు పలు దేశభాషలిక దేనికిలే

అధరాల పాల చిరుధార చాలు ఆహారం దేనికే

ఎదురైన వేళ కౌగిళ్ళు చాలు ఏ ఇల్లువాకిలిక ఎందుకులే

మన చుంబనాల సవ్వళ్ళు సంగీతం ఎందుకే

ఇరువురికీ ఏదో రుచి తెలిసినదీ మనుగడకీ మరోముడ్డె ముడి పడు ముడుపి ॥ తొలిపిలుపే ॥

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy